పూరీ జగన్నాథం వెళదామనీ, జగన్నాథుణ్ణి, బ్రహ్మాండమైన రథాన్ని చూద్దామని ఈ జన్మలో నేనింతవరకూ అనుకోలేదు. దేవదర్శనమన్నా పుణ్యక్షేత్రాలన్నా నాకున్న శ్రద్ధే చాలా తక్కువ. కాని ఓసారి మా ఆవిడ పుట్టింటికి వైజాగ్ వెళ్ళినప్పుడు మా ఆవిడ మీద కోపం వచ్చి ఓ సంచీ భుజాన వేసుకుని చెప్పా పెట్టకుండా పూరీకి రైలు ఎక్కేసాను. కాసేపు మా ఆవిడ కాకపోయినా అందరూ ఖంగారుపడ్డారు. పోనీ పడితే పడతారు అంతేగా.

# మెత్తని పులి

డా॥ కొర్లపాటి గంగాధరరావు

పూరీలో రైలు దిగేసరికి బాగా తెల్లవారిపోయింది. బజారులన్నీ తిరిగి చూశాను. ఇడ్లీ సాంబారుల హోటల్ కోసం చూశాను. అన్నిచోట్లా స్వీట్లే కాని మరేం దొరకలేదు. అల్లాగే ఆకలితోనే వెళ్ళి గుడి అంతా చూశాను. కడు ఆకలితో నకనక లాడుతుంటే దేము డెక్కడ కనిపిస్తాడు? గుడి వెలుపలకు వచ్చేశాను. గుడి వెలుపల వరుసగా బస్సులు పది పదిహేను వున్నాయి. వాటి వెనుక అరటి గెలలు వేలాడుతున్నాయి. బ్రతుకు జీవుడా అని డజను అరటిపళ్ళు తినేసాను. అప్పుడు దొరికింది తర్వాత కార్యక్రమం. వరసగా టూరిస్టు బస్సులు. వాటి మీద టూరిస్టు సెంటర్‌లు...... కోణార్క్...... భువనేశ్వర్...... జూ, రాత్రికి తిరిగి పూరీ.

కోణార్క్ చూడాలని చాలా రోజుల్నుంచి వుంది. మా ఆవిడ మీద అలక ఇందుకు పని చేసింది. ఓ రోజంతా తిరిగి వస్తేగాని ఇది నిజంగా అలకేనని నమ్మకం కుదరదు. వెంటనే ఓ టిక్కెట్టు కొని బస్సు ఎక్కేసాను. అప్పుడో చిన్న సంఘటన జరిగింది. అవ టానికి చిన్న సంఘటన కాని జీవితంలో మరపురాని మరువలేని సంఘటన. ఎవరో ఒక బెంగాలీ పడుచు— నాకంటే లావైనదే. ఇద్దరు పిల్లలు పైన వెనకనే ముసిలిది గట్టిగా నన్ను డాష్ కొట్టి తోసుకుంటూ ముందు కెళ్ళింది. నేను తూలి కింద పడబోయాను. ఆవిడ నిర్లక్ష్యంగా పిల్లల్ని లాక్కువెళ్ళి నేను కూర్చుందా మనుకున్న సీట్లోనే కూలబడింది సపరివారంగా. పోనీ పిల్లలతో వెళ్తోందని నేను ఆ వెనుక సీట్లో రెండోపక్క నా సంచి పడేసాను. అంతలో ఆవిడ మాటలు విన బడ్డాయి. బెంగాలీలోనే. నాకు బెంగాలీ ఒక్క ముక్క రాదు. అయినా ఆవిడన్న ధోరణి బట్టి అడ్డగాడిదలు అడ్డగాడిదలు. ఆడవాళ్ళక్కూడా కాస్త చోటివ్వరు అని అయి వుండాలి. నాకు బంగాలీ వచ్చినా, ఆవిడకు తెలుగు వచ్చినా తెలియచెప్పి వుండేవాణ్ణే. "అమ్మా మహాతల్లీ, నువ్వు వెనక వస్తున్నావని తెలిసుంటే— నేను నీకూ నీ పిల్లలకూ కావల్సిన దాని కంటె ఎక్కువే చోటి ఇచ్చేవాణ్ణే. ఆ మాత్రం పెద్దమనిషి తరహా నాకూ వుంది అని. ఆ అవకాశం లేదు. ఇక సాయంత్రందాకా జి లేబీలే తినాలా అని భయం వేసింది. మళ్ళీ బస్సు దిగి, సరిపోను అరటిపళ్ళు కొనుక్కున్నాను.

కాసేపటికి బస్సు బయలుదేరింది. బస్సునిండా రకరకాల జనం. భారత ప్రజానీకమంతా శాంపిల్‌గా ఒకరు చొప్పన బస్సులో వున్నట్లున్నారు. తెలిసిన భాషెక్కడా వినిపించడంలేదు. చుట్టూ పొలాలే చూస్తూ కాలక్షేపం చేస్తున్నాను. కాకపోతే వైజాగ్‌లో కొన్న పత్రిక సంచీలో వుంది. అదే మళ్ళీ మళ్ళీ చదువుతూ కాసేపు, ఇదీ కాకపోతే ఊహల్లో ఎల్లా ఎల్లా తల్లడిల్లిపోతోందని కాసేపు, అప్పుడప్పుడూ ఆ బెంగాలీ ఆవిడ వెనక్కి చూట్టం నేనూ అటువైపు చూడ్డం జరగకపోలేదు— ఓ లిప్తకాలం. ఇంతలో ఏదో చిన్న పల్లెటూరి దేవాలయం వచ్చింది.

అందరం బస్సు దిగాం. మళ్ళీ డాష్‌లు తగలకుండా జాగ్రత్త పడ్డాను నేను. నిజానికి ఏ డాష్ తగలలేదు గాని 25 మంది పండాలు మాత్రం వెంటపడ్డారు. సంచీ లాక్కుబోయే వాడొకడు. రెక్క పుచ్చుకు లాక్కుబోయే వాడొకడు. నేనే పూజ చేయించనంటుంటే నా మొర ఆలకించే వాడెవడు? మొత్తానికి గించుకుని లాక్కుని— వాళ్ళ మంచి పీక్కుని ఇవతల పడి సరాసరి బస్సులో పడ్డాను. మళ్ళీ అంతా బస్సులో పడ్డాం, నేనూ బెంగాలీ కుంటుంబం. ఆ వెనుకనే కండక్టర్‌తో బాటు ఓ కొత్తవాడు. వాడు సన్యాసి కాదు. పాతాళభైరవిలో భూత మాంత్రికుడు లాగున్నాడు. వాడు సరాసరి నా దగ్గరకు వచ్చాడు. నాకు టిక్కెట్టు కావాలి అన్నాడు తెలుగులో.


"కావాలంటే కొనుక్కో" అన్నాను.

"డబ్బులు లేవు—" డబాయించినట్లు అడుగు తున్నాడు.

"నా దగ్గరా లేవు" అన్నాను.

"సరే జాగ్రత్త" అని వెళ్ళిపోయాడు.

వాడికన్ని భాషలూ వచ్చులాగుందే. వెళ్ళి ఆ బెంగాలీ ఆవిణ్ణి అడిగాడు. పిల్లలు చూసి భయపడతారనే అను కుంటాను. ఆవిడ వెంటనే రెండు రూపాయలిచ్చింది.




పగలంతా కస్సుబుస్సు: మరి రాత్రి..

వాణ్ణి తరిమేసింది కూడా. నిర్భ యంగా వాడు అల్లా అదుక్కున్నాడు. అంతసేపూ నావంక మిర్రి మిర్రి చూస్తున్నాడు. బస్సులో నిలబడే ప్రయాణం చేస్తున్నాడు. ఒక వైపు బెంగాలీ ఆవిడ తొంగిచూపులు. మరోవైపు ఈ పాతాళభైరవుడి బెది రింపు చూపులు. రెండిట్నీ తప్పించుకుని పుస్తకంలోనే నా చూపులు. చదువుతున్నది బుర్రకెక్కి చస్తేగా. అయితే బెంగాలీ ఆవిడ చూపులకీ, పాతాళభైరవుడి చూపులకీ నాకాట్టే తేడా కనిపించలేదు. రెండూ సమానంగానే పొడగడుతున్నాయి. వీడికి ఈ రెండు రూపాయలూ పారేస్తేనే పోయేదనిపించింది. కాని తపాత్రదానానికి మనసు అంగీకరించలేదు.

మనసు దిటవుచేసుకొని బస్సు బయటకి చూస్తూ ప్రకృతి సౌందర్యాన్ని అవలోకించసాగాను. కాని ఎంత సేపటికి బుర్రెగొడ్లూ పూరిగుడెసెలూ మనిషి చేసిన కలుషిత వాతావరణం. ఏ విశేషం ఆ ప్రకృతిలో లెదు. బస్సులోనూ లేదు. వెన్నాడు చూపుల్లోనూ మార్పు లేదు. ఆవిడ చూస్తే చూసింది. నాకేం? వాడి చూపుల్లోనే ఏదో పైశాచిక స్వభావం వుంది. చూడబోతే ఎక్కడో వెన్నుబోటు పొడిచే వాడిలాగున్నాడు. అంత శనీ జరిగితే ఇంటికి కబురన్నా వుండదు. మా ఆవిడ మీద...ఇక జన్మలో రాకూడదనుకున్నాను. భువనేశ్వర్ కి దోవలో మరో రెండు దేవాలయాలు చూశామంటే చూశామనుకున్నాను. దిగి తిరిగే కంటే బస్సులో కూర్చుంటేనే నయమనిపించింది. ఒక చోట మాత్రం ఆ పాతాళ భైరవుడు 'దిగరేం' అన్నాడు బస్సు దిగి నా దగ్గరకొచ్చి.

"నేను దిగను నా యిష్టం" అన్నాను.

అక్కడా ఏ విశేషం జరగలేదు. కాని మనసులో మాత్రం మా ఆవిడ మంగళసూత్ర మహిమ ఎల్లా వుందోనని తల్లడిల్లిపోతోంది.

భువనేశ్వర్ మీదుగా బస్సు పదిమైళ్ళ దూరాన వున్న కీకారణ్యం ద్వారా ప్రయాణించి అక్కడున్న "జూ" చేరింది. అక్కడ జరిగింది నిజంగా విశేషమే. ఏ "జూ"లో జరగని వింతే.

అందరం దిగి జంతువు లన్నింటినీ చూస్తూ జనంలో కలుస్తూ విడిపోతూ చివరకి పెద్ద పులులశాల లోకి చేరాం. నా వెనుకనే బెంగాలీ కుటుంబం చేరింది. అక్కడ గైడ్ ఇంగ్లీషులో చెప్పసాగాడు అన్ని భాషలలో. బెంగాలీ ఆవిడకు ఇంగ్లీషు కూడా రాదు. కానీ బెంగాలీ కథ చెప్పినపుడు ఆశ్చర్యం విస్మయం ఇంకా వివరమైన భావ ప్రకటన జరిగింది.

ఆ పెద్ద పులులశాల మామూలు శాల గానే వున్నా పక్కనే పెద్ద గుంట వుంది. దాని చుట్టూ పెద్ద గోడ వుంది. దాని పైన కటకటాలున్నాయి. బాకులాగా వంపులు తిరిగి గుంటలో పెద్ద పులులు స్వేచ్ఛగా విహరించినా ఎగిరి బైటకి దూకలేవు. కాని జనం చుట్టూ మంచిని గుంటలోకి తొంగి చూడవచ్చు.

దాని ప్రక్కనే ఒక పాత బోర్డు వుంది. గైడ్ అన్ని



భాషలలోనూ చెప్పాడు

"చుట్టూ వున్న అరణ్యం లొంచి ఒక పెద్ద ఆడపులి ఎప్పుడో అర్ధరాత్రి వేళ వచ్చి— ఈ మొగపులి కోసం ఈ గుంటలోకి దూకి దాని స్వాతంత్ర్యం కోల్పోయింది. వాటికి పుట్టిన పిల్లలే మీరు చూస్తున్న ఇప్పటి పిల్లలు."

ఈ వాక్యం బెంగాలీలో వినగానే "ఓసి మూశష

మొహమా! కేవలం మగపులి కోసం బందిఖానాలో పడ్డావా" అన్నట్లు ఆశ్చర్యపోయింది. నమ్మదగనట్లు అర్థమయిన వారందరూ ఘొల్లున నవ్వారు. అంతే— తర్వాత విశేషమేం జరగలేదు.

భువనేశ్వర్ అంతా చూసుకుంటూ బస్సు సురక్షితంగా పూరీ చేరింది.

ఒళ్ళంతా నొప్పులతో దిగాం అంతా. ఆత్మారాముడు తిన్న అరటి పళ్ళు ఏమయ్యాయో ఘోషిస్తున్నాడు. హోటల్ మంచిదేముందా అని చూస్తున్నాను. తిరిగి పాతాళ భైరవుడు ప్రత్యక్షమయ్యాడు.

"ఆకలేస్తోంది. రెండు రూపాయలివ్వరూ?"

"ఇవ్వను. నాకు భిక్షమడగటమంటే ఒళ్ళుమంట."

"సరే చూద్దాం."

నా ఒళ్ళు ఝల్లుమంది.

వాణ్ణి తప్పించుకుని ఏదో హోటల్‌లో దూరి అయిన కాడికి స్వీట్లు తిని 'టీ' తాగి ఓ సత్రం లాంటి దాంట్లో పడ్డాను. అది హోటలేగాని పదుపాయాలొట్టే లేవు. దాంట్లోనే వుండక తప్పదు. ఆ రాత్రికి రైళ్ళు లేవు. వున్నా ప్రయాణం చేయలేను. కనుక ఆ గదిలోనే పక్క మీద వాలి పడిపోయాను. బెంగాలీ యువతి కూడా ఆ పక్క గదిలోనే దిగినట్లుంది. ఓ సారి తొంగి చూసి వెళ్ళిపోయింది. కాని పాతాళ భైరవుడు నాలుగైదు సార్లు ఆ గుమ్మం దగ్గర కనిపిస్తూ తిరిగాడు.

నా గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఇదేం ఖర్మరా అనిపించింది. రెండు రూపాయల భాగ్యానికి ప్రాణాల మీదికి కొనితెచ్చుకున్నానే అనిపించింది. తలుపులు గట్టిగానే వేశాను గానీ— అవీ అంతంతమాత్రమే. తంతే వూడిపడతాయి. ఒరి పుణ్యానికి కొని తెచ్చుకున్నానే అనిపించింది. అలికిడైతే పాతాళ భైరవుడే అనిపించింది. నిముషాలు గంటల్లాగా నడుస్తున్నాయి. పుస్తకం చదువుతూ పడుకున్నాను, కాని నాలుగుసార్లు చదివితేగాని ఓ లైను దాటడం లేదు. మా ఆవిడ మీద అలిగినందుకు నా మీద నాకే తెగ కోపం వచ్చింది.

అల్లాగే 11 గంటలయింది.

ఆ... ఇక ఏం జరుగుతుందో అనిపిస్తుంటే తలుపు చప్పుడైంది. గుండె ఝల్లుమందొక్కసారి. పాత తలుపు సందులోంచి పిడిబాకు ఒక్కసారిగా గడియ కిందుగా పొడుచుకొచ్చింది.

గడియ లేచిపోయింది,

భార్యామణిమీది అలక ఎగిరిపోయింది ప్రాణాలతో సహా. తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను.

పాతాళ భైరవుడు కాదు. బెంగాలీ సుందరి అసుక్షోభేదు.

కాని బెంగాలీ సుందరే.

కత్తి కింద పడేసింది.

గడియ వేసేసి తిరిగి చూసి చిన్నగా నవ్వింది.

